క్లుప్తంగా

ఓటరు స్లిప్పుల పంపిణీ



మొవ్వ: మే 13వ తేదీన సార్వత్రిక ఎన్నికల జరగనున్న నేపథ్యంలో స్థానిక తహసీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మీ ఆదేశాల మేరకు బీఎల్ఓలు వారి పరిధిలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని 54 పోలింగ్ కేంద్రాల్లో ఆధార్ కార్డు, సెల్ ఫోన్ నంబరు ఆధారంగా స్లిప్పుల పంపిణీలో నిమగ్నమయ్యారు. మండలంలో 41,764 మంది ఓటర్లు ఉండగా మహిళలు 21,464, పురుషులు 20,029, ఒక ట్రాన్స్‌జండర్‌కు ఓటరు స్లిప్పులు పంపిణీ చేయనున్నారు.

రెండు విధాలుగా పింఛన్ల పంపిణీ


బేబి శ్రీలక్ష్మి

మండవల్లి: మే నెల పింఛన్ల పంపిణీ రెండు విధాలుగా నిర్వహిస్తామని ఎంపీడీఓ ఆర్.బేబి శ్రీలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు అకౌంట్‌కు బదిలీ, డోర్ టూ డోర్ విధానాల్లో పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు. వికలాంగులు, నడవలేని వృద్ధులు, మంచం మీదే ఉండి కదలలేని వారికి, బ్యాంకు అకౌంటు లేనివారికి సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తారని తెలిపారు. బ్యాంక్ ఖాతాలు ఉండి, బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ అయిన వారికి బ్యాంకు అకౌంటుకు పింఛను నగదు బదిలీ చేస్తామని పేర్కొన్నారు. సచివాలయాల వద్దకు ఎవ్వరూ రానవసరం లేదని తెలిపారు.

పింఛనుదారుల బ్యాంకు ఖాతాలకే నగదు జమ

కైకలూరు: పింఛనుదారులకు మే ఒకటో తేదీన వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయనున్నట్టు ఎంపీడీఓ వీవీ ఉమామహేశ్వరరావు సోమవారం తెలిపారు. బ్యాంకు ఖాతా లేని పింఛనుదారులకు సచివాలయ సిబ్బంది ఇంటికి వచ్చి పింఛను అందిస్తారని పేర్కొన్నారు.

విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో అరటితోట దగ్ధం

తోట్లవల్లూరు: విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా అరటితోట దగ్ధమైన ఘటన మండలంలోని ఐలూరులో జరిగింది. గ్రామంలోని కడియాల వెంకట్రావుకు చెందిన అరటితోటకు సోమవారం విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో మూడున్నర ఎకరాల అరటితోట అగ్నికి ఆహుతైంది. సుమారు రూ.2.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. మొవ్వ ఫైర్ అధికారి జి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

డీఈఓ తాహెరాసుల్తానా

మచిలీపట్నంటౌన్: విద్యార్థులు విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుతారని జిల్లా విద్యాశాఖాధికారి తాహెరాసుల్తానా అన్నారు. నగరంలోని సన్ స్టార్ స్కూల్లో సోమవారం స్టార్ విద్యా సంస్థలు, శ్రీ పబ్లిషర్స్ ఆధ్వర్యంలో స్కూల్ టాపర్స్ అండ్ ర్యాంకర్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి తాహెరాసుల్తానా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. పదో తరగతిలో 550కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను స్టార్ విద్యాసంస్థలు, శ్రీ పబ్లిషర్స్ ప్రతినిధులు సన్మానించారు. ప్రతి స్కూల్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు చొప్పున నగదు బహుమతులు అందించారు. 500కు పైగా మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యిచొప్పున అందజేశారు. 39 ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తీర్ణులైన 107 మంది, 32 ప్రైవేటు పాఠశాలల్లో చదివి ఉత్తీర్ణులై 103 మంది విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో డీవైఈఓ బి.ఎస్.సి.సింగ్, ఎంఈఓలు ఎం.వి.ఎస్.దుర్గాప్రసాద్, వై.ఎస్.ఆర్.కె.గురుప్రసాద్, గూడూరు ఎంఈఓ పి.సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్స్ ఎం.ఎల్.ఆదిత్య, ఎం.చంద్రశేఖర్, అకడమిక్ మెంటర్ పి.శ్రీరామ్, మేనేజింగ్ డైరెక్టర్ బి.ఎ.స్వామి, అకడమిక్ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి

ఎమ్మెల్యే కొడాలి నాని

నందివాడ: పేదింటి భవిష్యత్‌ను మరింత గొప్పగా మార్చడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కోరారు. మండలంలోని కుదరవల్లి, పెద విరివాడ, ఇలపర్రు, ఎల్ఎన్‌పురం గ్రామాల్లో కొడాలి నాని గడప గడపకు నిర్వహించే ప్రచారం సోమవారంతో 33వ రోజుకు చేరుకుంది. ముందుగా కుదరవల్లి గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నానికు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికి ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికలు వచ్చే ఐదేళ్లల్లో రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించేవని స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో జనసేన, బీజేపీతో జట్టుకట్టి దొంగ హామీలిచ్చి ప్రజలను వంచించిన చంద్రబాబు ఇప్పుడు మళ్లీ అదే కూటమి కట్టి సూపర్‌సిక్స్... సూపర్ సెవెన్.. సూపర్ టెన్ అంటూ నమ్మబలుకుతున్నారన్నారు. మళ్లీ అదే కూటమి, అదే సంతకం, అవే మోసాలు హిస్టరీ రిపీట్ అంటూ మండిపడ్డారు. 58 నెలలు పాలించిన సీఎం జగన్ పేరు చెబితే ఎన్నో పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. 14ఏళ్ల సీఎంగా ఉన్న చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని ఎమ్మెల్యే కొడాలి నాని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తేవడంతో పాటు రెండు లక్షల 30 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 75శాతం పథకాలు పేద వర్గాలకే అందాయని పేర్కొన్నారు. రైతు రుణాలు, డ్వాక్రా రుణాలు ఎగ్గొట్టిన ఘనుడు చంద్రబాబు అని తెలిపారు. ప్రజలందరూ మరోసారి వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు కందుల నాగదుర్గాకుమారి, నాయకులు నగుళ్ల సత్యనారాయణ, కొండపల్లి కుమార్‌రెడ్డి, కొండపల్లి రంగారెడ్డి, దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, సత్యవతి, గూడపాటి రజని, మొండ్రు వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, కందుల నాగరాజు, పరిమి అమృతబాబు, పామర్తి మురళీకృష్ణ, బేతపూడి నవరత్నరాజు, రాజులపాటి చంద్రశేఖర్, చింతాడ నాగూర్, సూరపనేని కల్యాణ్, రాజేష్, శివ, దేవరాజు పాల్గొన్నారు.


కుదరవల్లి ప్రచారంలో ఎమ్మెల్యే కొడాలి నానితో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు


కుదరవల్లి ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న కొడాలి నాని

పథకాల కొనసాగింపునకు వైఎస్సార్ సీపీకి ఓటు

నందివాడ: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేస్తే చేసిన మంచి, అమలు చేసిన పథకాలు కొనసాగుతాయని, అదే టీడీపీకి ఓటు వేస్తే మంచి పథకాలు అన్నీ ముగిసిపోతాయని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని కుదరవల్లి గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో గుడ్లవల్లేరు మండలం పసుబొట్లవానిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నేతలు, గౌడ యువత 50 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబుది అందితే జుట్టు.. అందకపోతే కాళ్లు పట్టుకునే నైజమని పేర్కొన్నారు. అందుకే మోడీని తిట్టిన నోటితోనే ఇప్పుడు జై కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. జగన్‌కు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రచారం చేశాడన్నారు. ఇప్పుడు అదే బీజేపీ వంచన చంద్రబాబు చేరాడని, దీనికి కారణం కేసుల భయమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయన్నారు. ప్రజలు అదే విశ్వాసంతో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు కందుల నాగదుర్గాకుమారి, పశుబొట్లపాలెం గ్రామానికి గౌడ యువత, నాయకులు కాగిత శశిధర్, కాగిత గణేష్, కాగిత పవన్‌కుమార్, చిట్టిబొమ్మ సురేంద్ర, వీరంకి అజయ్, వీరంకి నిరంజన్, అనగాని నాని, చిట్టిబొమ్మ నారాయణ, షేక్ బాషు, పలువురు గౌడ యువత పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించరాదు

ఆర్వో శ్రీదేవి

బరిలో ఉన్న వారికి ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులు		
అభ్యర్థి పేరు	పార్టీ	కేటాయించిన గుర్తు
అనిల్‌కుమార్ కైలే	వైఎస్సార్ సీపీ	సీలింగ్ ఫ్యాను
కుమార్‌రాజా వర్ల	టీడీపీ	సైకిల్
డీవై దాసు	ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ	హస్తం
కొడాలి సునీల	జైభీమ్‌రావ్ భారత్ పార్టీ	కోటు
బాబు రాజేంద్ర ప్రసాద్ రాయవరపు	బీఎస్పీ	ఏనుగు
నాయుడు శిరీష రాణి	జై భారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
ఎం.రాజ్‌మనోహర్	రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా	గ్లాస్ టంబ్లర్
సాలె దినేష్‌బాబు	జాతీయ జనసేన పార్టీ	పెన్ స్టాండ్

పామర్రు: సార్వత్రిక ఎన్నికల బరిలో ఉన్న వివిధ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు, ఎన్నికల కోడ్ ఉల్లంఘించరాదని పామర్రు రిటరి్నంగ్ అధికారి బి.శ్రీదేవి అన్నారు. స్థానిక ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులు, వారి ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులకు సంబంధించి ఒక్కో బూత్‌కు ఇద్దరు చొప్పున ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి వివరాలను తక్షణమే అందించాలని సూచించారు. నియోజకవర్గంలో మొత్తం 238 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో ఓటింగ్ జరుగుతుందని తెలిపారు.

బరిలో ఎనిమిది మంది..

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగియటంతో పామర్రు అసెంబ్లీ బరిలో ఎనిమిది మంది మిగిలారు. మొత్తం 11 మంది నామినేషన్లు దాఖలు చేయగా వీరిలో ముగ్గురి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన ఎనిమిది మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నాయి.

గుడివాడలో 12మంది అభ్యర్థులు

గుడివాడరూరల్: గుడివాడ అసెంబ్లీ బరిలో 12మంది అభ్యర్థులు నిలిచినట్లు ఎన్నికల రిటరి్నంగ్ అధికారి పి.పద్మావతి సోమవారం తెలిపారు. వచ్చే నెల 13వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలకు 26మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. స్క్రూటినీలో 9మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మరో 17మంది అభ్యర్థుల్లో ఐదుగురు నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎన్నికల బరిలో 12మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటరి్నంగ్ అధికారి పేర్కొన్నారు. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ తరఫున కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), టీడీపీ తరఫున వెనిగండ్ల రాము, కాంగ్రెస్ తరఫున వడ్డాది గోవిందరావు(రాజేష్) ప్రధానంగా పోటీలో నిలిచారు.

కైకలూరులో 15 మంది...

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల్లో కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థులుగా 15 మంది బరిలో నిలిచారు. కైకలూరు స్థానానికి 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, సోమవారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మిగిలిన వారిలో దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్, వైఎస్సార్ సీపీ, ఫ్యాను), కామినేని శ్రీనివాస్ (బీజేపీ, కమలం), మన్నేపల్లి నాగేశ్వరరావు (బీఎస్పీ, ఏనుగు), బొడ్డు నోబుల్ (కాంగ్రెస్, హస్తం), కమతం నిరీక్షణరావు (భారత చైతన్య యువజన పార్టీ, గన్ కిసాన్), గొంతుపులుగు సతీష్ (జై భీం రావ్ భారత్ పార్టీ, కోటు), లావేటి వీరశివాజీ (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, సింహం), స్వతంత్రులు అలుమోలు సోమేశ్వరరావు (డైమండ్), కొప్పుల విజయబాబు (హెల్మెట్), కోటి శ్రీనివాసరావు (రింగ్), బాలి గణేష్ (బ్యాట్), గునుకుల నారాయణ (యాపిల్), చెన్నంశెట్టి సోమసుందరరావు (బకెట్), బొడ్డు కిరణ్‌కుమార్ (బ్లాక్ బోర్డు), మదాసు సత్యనారాయణ (గ్లాసు) పోటీలో ఉన్నారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలి

మండవల్లి: మేనిఫెస్టోను భగవద్గీతలా భావించి, వాగ్దానాలన్నీ నెరవేర్చి పేద, బడుగు, బలహీన వర్గ ప్రజలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. మండలంలోని పుట్లచెరువు, పసలపూడి, చింతలపూడి గ్రామాల్లో సోమవారం సాయంత్రం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురికి వీధి వీధినా ప్రజలు హారతులు పట్టారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి దీవించాలని డీఎన్నార్ కోరారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు గురుగుబెల్లి వెంకటేశ్వరరావు, కాగిత సూర్యనారాయణ, ఉచ్చుల వెంకట కృష్ణారావు, రాష్ట్ర నాయకుడు సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుడివాడ బాబి, మాజీ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బేబిసరోజిని, ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు పెరుమాళ్ల లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.


పుట్లచెరువులో ఎమ్మెల్యే డీఎన్నార్‌కు హారతి ఇస్తున్న మహిళ

అంకమ్మ ఆలయంలో భజన

నాగాయతిప్ప (మోపిదేవి): గ్రామంలో వేంచేసిన శ్రీ అంకమ్మ అమ్మవారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం మహిళలు భజన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ జిల్లా శాఖకు చెందిన ధర్మాచార్యులు గరికపాటి వీరాంజనేయులు నేతృత్వంలో ఈ భజన భక్తి శ్రద్ధలతో జరిగింది.



వైఎస్సార్ సీపీకి కంచుకోట పామర్రు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: వైఎస్సార్ సీపీకి పామర్రు కంచుకోట అని, తన గెలుపును ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మేనిఫెస్టో తమకు భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానమన్నారు. పేదల పక్షపాతి సీఎం జగన్ అని, కూటమి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మండలంలోని కూడేరు, ఐనపూరు, లంపపల్లి, శ్రీరంగపురం, చోరగుడి, నమ్మితాలగుంట, అలీనఖీపాలెం గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. బైక్ ర్యాలీలతో యువత ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లోని అంబేడ్కర్, జగజ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల సీఎం జగన్ పాలన ఏవిధంగా జరిగిందో ఒక్కసారి ఆలోచించాలన్నారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఉన్నవారిని ముందుకు తీసుకురావాలని సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎన్నికల హామీలు 99 శాతం అమలు చేసి, దేశ రాజకీయాల్లో కొత్త రికార్డులు నెలకొల్పారన్నారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో రహదారులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. చంద్రబాబు మోసపు మాటలు, బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేగా తనను మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండుటెండలో తనను ఆశీర్వదించేందుకు వేచియున్న మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకటరమణకుమారి, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొడాలి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు వీర్ల ఆదిశేషు, మర్రి దుర్గారావు, మీర్జా సజ్జాద్ అలీ, సర్పంచ్‌లు కొండా జయలక్ష్మి, వేమూరి రత్నకుమారి, దిమ్మెట పద్మావతి, గౌడ, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్లు శొంఠి వెంకటేశ్వరరావు, కంభపు రాంబాబు, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, మహేష్, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, కో-ఆప్షన్ సభ్యుడు దియానత్ అలీ, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, శివారెడ్డి, అప్పిరెడ్డి, కనుమూరి వెంకటేశ్వరరావు, కుమేల్ పాల్గొన్నారు.


లంకపల్లి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్


కూడేరులో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

సంక్షేమ పాలనకు పట్టం కడదాం


గుడ్‌మార్నింగ్ ముదినేపల్లి కార్యక్రమంలో దూలం స్వాతి, నాయకులు


భుజబలపట్నంలో దూలం శ్రీఅనుపమ ఎన్నికల ప్రచారం

ముదినేపల్లి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కడదామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండల కేంద్రమైన ముదినేపల్లిలో గుడ్‌మార్నింగ్ ముదినేపల్లి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. కూటమి పేరుతో టీడీపీ, బీజేపీ అభ్యర్థులు పుట్టా మహేష్ యాదవ్, కామినేని శ్రీనివాస్ ప్రజలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉండరని తెలిపారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులు సునీల్‌కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావులను అఖండ మెజార్టీతో గెలిపించి, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య పాల్గొన్నారు.

భుజబలపట్నంలో..

కైకలూరు: నియోజకవర్గ ప్రజలకు మంచి చేసే వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను ఆశీర్వదించాలని డీఎన్నార్ పెద్ద కోడలు శ్రీఅనుపమ కోరారు. భుజబలపట్నం గ్రామంలో సోమవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే డీఎన్నార్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఉచ్చుల రాజు, ఎంపీటీసీ సభ్యుడు పెన్మత్స సూర్యనారాయణరాజు, నాయకులు గురజాల వేణు, సయ్యపురాజు గుర్రాజు, సోమల శ్యామ్‌సుందర్, పంజా నాగు, విమల్, గాలిబ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తాడినాడ పీఏసీఎస్ రుణాలు పూర్తి రికవరీ

కలిదిండి: తాడినాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 2023-24 సంవత్సరం రుణాలు 100 శాతం రికవరీ చేసినట్టు చైర్మన్ సాగి వెంకట సూర్యనారాయణరాజు సోమవారం తెలిపారు. సంఘం ద్వారా 264 మందికి రుణాలు అందించగా వారి వద్ద నుంచి అసలు, వడ్డీతో రూ.8,16,63,000 వసూలు చేశామని పేర్కొన్నారు. సీఈఓ వేగేశ్న వెంకట సుబ్బరాజు, సహకార పరపతి సంఘం సిబ్బందిని, కేడీసీసీ బ్యాంక్ సిబ్బందిని చైర్మన్ సూర్యనారాయణరాజు అభినందించారు.

నేడు మండల సర్వసభ్య మావేశం

మొవ్వ: ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షతన మంగళవారం మండలం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని కోరారు.

పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి


పామర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సోదరుడు కైలే జగదీష్, సతీమణి అమృత


రాపర్లలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి కైలే హేమ లీనా


మొవ్వ పెదముత్తేవిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ సోదరి అనిత

పామర్రు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు కైలే జగదీష్ అన్నారు. గ్రామంలో కొబ్బరితోట, ఎన్టీఆర్ కాలనీలలో తన శ్రీమతి కైలే అమృతతో కలిసి జగదీష్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, మద్దుల సుబ్రమణ్యం, కూసం పెద వెంకటరెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, జె.దివ్య, నందిపాటి సాంబిరెడ్డి, కాకొల్లరాజ్యలక్ష్మీ, నవుడు శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

రాపర్లలో..

రాపర్ల(పామర్రు): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పని చేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి కైలే హేమ లీనా పేర్కొన్నారు. మండలంలోని రాపర్ల గ్రామంలో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యానుగుర్తుపై తమ పవిత్రమైన రెండు ఓట్లు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావును, పామర్రు ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, నాయకులు కాకర్ల వెంకటేశ్వర రావు, కె రవిబాబు, మట్టా శ్రీలక్ష్మీ, కాకర్ల శివయ్య, నాని పాల్గొన్నారు.

పెదముత్తేవిలో..

పెదముత్తేవి(మొవ్వ): అన్ని వర్గాలు ఆర్థికంగా ఎదగాలంటే రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సోదరి కే అనిత పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మొవ్వ మండలం పెదముత్తేవితో ప్రచారం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు వేసే రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షురాలు రాజులపాటి పార్వతి, నాయకులు కాకార్ల శివకుమార్ పాల్గొన్నారు.

కార్తికేయుడికి వెండి వస్తువుల సమర్పణ



మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తెనాలికి చెందిన శ్రీ సాయి వెంకయ్య శిష్య బృందం సుమారు రూ.47 వేల విలువైన వెండి వస్తువులను సోమవారం సమర్పించింది. ఉదయం ఆలయానికి చేరుకున్న ఈ బృందం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ్యలు చేయించింది. అనంతరం ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణకు 550 గ్రాముల వెండి చెంబు, వెండి ప్లేటు మధ్యలో బంగారు పువ్వు, వెండి ఉద్ధరిణి, వెండి పంచపాత్రలు అందజేసింది. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.